జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 31 | అక్టోబర్ | 2025 ◆ పేజీలు : 6

## కమ్యూనికేషన్స్, ఐటీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** కమ్యూనికేషన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ స్టాండింగ్ కమిటీ సమావేశం గురువారం ఢిల్లీలో జరగగా ఆ కమిటీ సభ్యులైన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. డిజిటల్ వృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికకు సంబంధించి.. పలు సూచనలు చేశారు. నూతనంగా ఏర్పాటైన ఈ కమిటీలో వరుసగా రెండోసారి స్థానం దక్కించుకున్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి. స్పెక్ట్రమ్ నిర్వహణకు సంబంధించి పలు కీలక సూచనలు చేశారు.




- తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వ అధికారుల సెలవులు రద్దు
- తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి
- మంత్రులు, అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలి
- ప్రాణ నష్టం సంభవించ కుండా చర్యలు
- ఏడు రోజులు 24 గంటలు అత్యవసర సిబ్బంది అందు బాటులో ఉండాలి
- మొంథా తుఫాన్ సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం

### క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ...

# ప్రజలను ఆదుకోవాలి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక మొంథా తుఫాన్ నేపథ్యంలో మంత్రులు, అధికారులు ప్రభావిత ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.మొంథా తుఫాన్ సహాయక చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణారావులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి మండల స్థాయి అధికారి ఇంచార్జిగా పెట్టాలని, ధాన్యం కొనుగోలు చేయడం, అవసరమైన గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవడం,ధాన్యం తరలింపు, అవసరమైతే స్థానికంగా ధాన్యం స్టోర్ చేయడం వంటి పనులు చేపట్టాలని అన్నారు.ప్రతి రోజు ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి కలెక్టర్ కు క్షేత్రస్థాయి పరిస్థితులపై రిపోర్ట్ అందించాలని అన్నారు. ప్రతి కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, ధాన్యం కొనుగోలు ప్రభుత్వానికి చాలా కీలకమని, జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టి క్షేత్ర స్థాయిలో పని చేయాలని అన్నారు.మొంథా తుఫాన్ వల్ల

మిగతా 2 లో...

## నగరంలో వరద ముప్ప ప్రాంతాలను పరిశీలించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** గురువారం ఖమ్మం నగరంలో వరద ముప్పు ప్రాంతాలను వ్యక్తిగతంగా పరిశీలించిన వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు ప్రజల భద్రత, రక్షణ కార్యక్రమాలు, సహాయక చర్యలపై అధికారులు సమగ్ర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నగరంలోని నదీ తీర ప్రాంతాలు, లోతట్టు బస్తీలు,డ్రెయినేజీ వ్యవస్థ, రోడ్డు పరిస్థితులు, జల నిల్వ ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించిన మంత్రి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,ప్రభుత్వం ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు కట్టుబడి ఉందని,వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులలో స్పందించే కంట్రోల్ రూమ్ లను మరింత చురుకుగా నిర్వహించాలని, బృందాలు రెడీనెస్ లో ఉండాలని, ప్రమాద ప్రాంతాల్లో తగిన విధంగా హెచ్చరికలు

మిగతా 2 లో...

## మున్నేరు లోతట్టు ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



- పునరావాస కేంద్రాలలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు
- మున్నేరు వరద ప్రవాహాన్ని అంచనా వేస్తూ మరిన్ని ముందస్తు చర్యలు చేపట్టాలి
- అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్ లో 1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్

కాల్వొడ్డు వద్ద మున్నేరు వరద ప్రవాహాన్ని పరిశీలించి, నయాబజార్ స్కూల్ లోని పునరావాస కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

2 లో...

# నగరంలో వరద ముప్పు ప్రాంతాలను పరిశీలించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



(మొదటి పేజీ తరువాయి...)

రక్షణ ఏర్పాట్లు చేయాలని అన్నారు. అవసరమైన చోట తక్షణ సాయం అందించేందుకు ఎన్డిఆర్ఎఫ్,మున్సిపల్, పోలీస్ విభాగాలతో సమన్వయం కొనసాగించాలని సూచించారు.వరద కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలను పరామర్శిస్తూ, ప్రభుత్వం పూర్తిగా వారి పక్కన ఉందని పౌరులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్,సంబంధిత శాఖల ఉన్నతాధికారులు,ప్రజా ప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.అధికారులు వెంటనే నివేదికలు సమర్పించి,అవసరమైన చోట పనులు వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు.

## తుఫాన్ కారణంగా నష్టపోయిన పంటలను గుర్తించి రైతాంగాన్ని ఆదుకోవాలి

- అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్
- మండల రెవిన్యూ అధికారులకి వినతిపత్రం అందించిన రైతు కూలీ సంఘం నాయకులు



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 30, ప్రజా జ్యోతి :** గత మూడు రోజులుగా మొంథా తుఫాన్ తో భారీగా కురుస్తున్న వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా వరి, పత్తి, మొక్కజొన్న, బొప్పాయి, నిమ్మ, తదితర రైతుల పంటలతో పాటు సాధారణ, పేద ప్రజలకు ఇండ్లు, ఆస్తి నష్టం జరిగింది, ప్రభుత్వం వెంటనే నష్టపోయిన పంటలను, జరిగిన నష్టాన్ని గుర్తించి తగిన నష్టపరిహారం ఇవ్వాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఏ.ఐ.కె.ఎం.ఎస్ ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ కి వినతి పత్రం అందజేసిన నాయకులు అనంతరం అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు మందుల రాజేంద్రప్రసాద్, జిల్లా అధ్యక్షులు బజ్జూరి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పత్తి, వరి పంటలు మార్కెట్ కు వస్తున్న తరుణంలోనే తుఫాన్ చాలా నష్టం కలిగించింది. గత యాసంగిలో కేవలం నాలుగు శాంతం మాత్రమే వరి కొనుగోలు చేశారు. రైతులు 845 కోట్లు బోనస్ ను కోల్పోయారు. ఇప్పుడు ఈ తుఫాన్ ప్రభావం తోని అన్ని రకాల పంటలు తడిసిపోవటం వలన ప్రభుత్వమే కనీసం మద్దతు ధర తో కొనుగోలు చేయాలి. ప్రకృతి వైపరిత్యంతో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు తీవ్రంగా నష్టపోయాయని, ఐకేపీ సెంటర్స్ ల్లో పోసిన దాన్యం తడిసి మొలకలేత్తాయని అన్నారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేసి మద్దతు ధర చెల్లించాలని అన్నారు. మొంథా తుఫాన్ గాలి వానతో చేతికోచ్చిన పంటలు నేల మట్టం అయ్యాయని పేర్కొన్నారు. నిరుపేదల ఇండ్లు ధ్వంసం అయ్యాయని, లోతట్టు గ్రామాలు నీట మునిగాయని తెలిపారు. అధికారులు నిర్వాసితులను గుర్తించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లొ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పోలుపొంగు నాగ, నాయకులు గొర్రెపాటి వీరస్వామి ,అచ్చ ఉప్పలయ్య, నరసయ్య, లక్ష్మణ్, బ్రహ్మచారి, పేరం వెంకటేశ్వర్లు, మాల్సూర్, కుసుమ తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)

దెబ్బతిన్న రోడ్ల వద్ద వాహనాల రాకపోకలు నిలిపి వేయాలని అన్నారు. ఉద్రుతంగా ప్రవహించే వాగులు,నీటి వనరుల సమాచారం తెలుసుకొని, వాటికి సమీపంలో ఉన్న రోడ్లు, వంతెనలపై రాకపోకలను నిలిపివేయాలని, దీని కోసం స్థానిక పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు పడటం వల్ల తీవ్రంగా నష్టం జరిగిందని అన్నారు. పంట కోతల సమయంలో ఇలాంటి తుఫాన్ రావడం దురదృష్టకరమని,రైతులకు మొంథా తుఫాన్ తీవ్ర ఆవేదన కలిగించిందని సీఎం తెలిపారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో ప్రభుత్వ అధికారుల సెలవులు రద్దు చేయాలని, ప్రతి అధికారి క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ పని చేయాలని అన్నారు.వరదల నేపథ్యంలో విద్యుత్ పునరుద్ధరణ యుద్ధ ప్రాతిపదికన జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, విద్యుత్తు స్తంభాలు,ట్రాన్స్ ఫార్మర్, ఇతర పరికరాలు ఫీల్డ్ లో సిద్ధం పెట్టుకోవాలని,విద్యుత్ సిబ్బంది సెలవులు రద్దు చేయాలని, మొబైల్ ట్రాన్స్ ఫార్మర్ లు సన్నద్ధం చేయాలని, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు.తుఫాన్ వల్ల ప్రాణ నష్టం జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలని అన్నారు.డిజాస్టర్ మేనేజ్మెంట్ యాక్ట్ క్రింద అవసరమైతే ఫంక్షన్ హాల్ లను వినియోగిస్తూ పంటలను స్టోర్ చేయాలని అన్నారు.ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను అవసరమైన జిల్లాలకు తరలించాలని అన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో కలెక్టరేట్ లలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అక్కడ వారికి అవసరమైన వైద్యం, ఆహారం, ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ తుఫాన్ కారణంగా విద్యుత్ సమస్యలు రాకుండా అవసరమైన చర్యలు డిస్కం అధికారులు తీసుకోవాలని, తుఫాన్ కారణంగా దెబ్బతిన్న 33/11 కేవి సబ్ స్టేషన్, 33 కేవి, 11 కేవి లైన్లను ఇప్పటికే 75 శాతం వరకు మరమ్మత్తు చేసి సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. తుఫాన్ నేపథ్యంలో కలెక్టర్లు అందుబాటులో ఉన్న నిధులు వినియోగించాలని డిప్యూటీ సీఎం సూచించారు.నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అసిస్టెంట్ ఇంజనీర్ నుంచి చీఫ్ ఇంజనీర్ వరకు అప్రమత్తంగా ఉండాలని,కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అధికంగా అందుబాటులో పెట్టాలని అన్నారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మొంథా తుఫాన్ వల్ల అంచనాల కంటే రెట్టింపు వర్షాలు పడ్డాయని, రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు.వెంటనే క్షేత్రస్థాయిలో వెళ్ళి పంట నష్టం ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. తడిసిన ధాన్యం ఈ రోజే వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. తడిసిన ధాన్యం కొనుగోలుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు.రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ లో లెవల్ కల్వర్ట్ దగ్గర పోలీసు భద్రత ఏర్పాటు చేసి ప్రయాణాలు అడ్డుకోవాలని అన్నారు.ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు.దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండ సురేఖ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో ప్రజల ప్రాణాల రక్షణ కోసం జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుందని అన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని, వరదలో చిక్కుకున్న వారికి డ్రోన్ ద్వారా ఆహారం ప్యాకెట్లు పంపిణీ చేశామని అన్నారు.ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ మొంథా తుఫాన్ తెలంగాణ రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపిందని అన్నారు. మరో 2 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.తుఫాన్ కారణంగా వచ్చిన భారీ ఆస్తి నష్టం నేపథ్యంలో ప్రజలకు అండగా నిలిచేలా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని అన్నారు.ఆర్ అండ్ బీ,పంచాయతీ రాజ్ సంబంధించి దెబ్బతిన్న రోడ్లు యుద్ధ ప్రాతిపదికన తాత్కాలిక మరమ్మత్తులు చేసి వాహనాల రాకపోకలను వీలైనంత మేరకు పునః ప్రారంభించాలని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా దెబ్బతిన్న కాల్వలు, తెగిపోయిన చెరువులు, మీడియం ప్రాజెక్టుల నష్టం అంచనాలను తయారు చేయాలని అన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం నగరం పరిధిలో మున్నేరు నది ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో 90 కుటుంబాల పరిధిలో 227 సభ్యులను పునరావాస కేంద్రాలకు తరలించి అవసరమైన ఆహారం,పారిశుధ్యం, వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. అతి తక్కువ ఆస్తి నష్టం, ఎక్కడా ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. తుపాన్ వల్ల 24 రోడ్లపై నీటి ప్రవాహం రావడం వల్ల రాకపోకలు నిలిపి వేసామని అన్నారు. జిల్లాలో ఉన్న చెరువులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని అన్నారు. ఈ వీడియో సమావేశంలో డిఆర్ఓ పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా,ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు,ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్,పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, సిపిఓ శ్రీనివాస్, విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు లోతట్టు ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక మొంథా తుపాన్ ప్రభావం వలన ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదతో మున్నేరు వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మొంథా తుపానుతో ఎగువ జిల్లాలో మున్నేరు పరీవాహకంలో భారీ వర్షాలు కురవడంతో మూడవ ప్రమాద హెచ్చరికతో 25 అడుగుల మేరకు ఖమ్మం కాల్వొడ్డు వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న మున్నేరు ప్రవాహాన్ని గురువారం,నగర మేయర్ పునకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ పి. శ్రీజ,మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మున్నేరు ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయించి, ప్రమాద హెచ్చరిక జారీ చేయడంతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలను ఖాళీ చేయించి ధంసలాపురం పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, నయాబజార్ కళాశాలలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయించి, పలు కాలనీల ప్రజలను పునరావాస కేంద్రాలకు వాహనాల్లో తరలించినట్లు తెలిపారు. నెమ్మదిగా పెరుగుతున్న మున్నేరు నీటిమట్టం ప్రవాహాన్ని అధికారులు పర్యవేక్షిస్తూ సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం మున్నేరు లోతట్టు ప్రాంత ప్రజల సహాయక చర్యలలో భాగంగా నయాబజార్ స్కూల్,నయాబజార్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రజలకు కల్పించిన వసతులు, భోజనం నాణ్యత, హెల్త్ క్యాంప్ ను పరిశీలించారు. స్థానికంగా ఉన్న ప్రజలతో కలెక్టర్ మాట్లాడి సమకూర్చిన సౌకర్యాల పై ఆరాతీసారు. చిన్న పిల్లలు,వృద్దులు, మహిళలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మెరుగైన వసతులు కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మొంథా తుపాన్ భారీ వర్షాలతో ఎగువ ప్రాంతంలో



నుండి ఉధృతంగా వచ్చే వరదతో మున్నేరుకి వరద ముప్పు పెరుగుతుందని, ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 25 అడుగుల మేర ప్రవహిస్తోందని, అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉన్నామని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతాల్లో తిరగవద్దని కోరారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తలు తీసుకోవాలి ఆదేశించారు.వరద పెరిగినందున మున్నేరు నది, బ్రిడ్జిల పైకి ప్రజలు అనవసరంగా రావద్దని, ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, ఖమ్మం అర్డీవో నరసింహారావు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి,ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, మున్సిపల్,పోలీస్,ఇరిగేషన్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి,సంక్షేమ పథకాలు నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాయి మంత్రి తుమ్మల

- **తేనేటి విందులో మంత్రి తుమ్మల తో డాక్టర్ దయానంద్**



**సత్తుపల్లి అక్టోబర్30(ప్రజా జ్యోతి)** హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజక వర్గం ఉప ఎన్నికల్లో భాగంగా వెంగళ రావునగర్ డివిజన్లో గరుడ హోటల్ లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఎమ్మెల్యేలతో కలిసి, డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ కలిసి తేనేటి విందును గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించే సంక్షేమ,అభివృద్ధి పథకాలే నవీన్ యాదవ్ కు గెలుపుకు శ్రీకారం ఏర్పాటు చేస్తాయి అన్నారు. ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలపై పూర్తిగ వివరించాలని, కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన తక్కువకాలంలో ఇన్ని సంక్షేమ పథకాలు అందించడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమైందని తెలియజేశారు. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని గెలుపు విషయంలో కచ్చితంగా మంచి మెజార్టీ ఇస్తారని వారికి తెలియజేశారు. తేనేటి విందులో పాల్గొన్నవారు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, వర్ధన్నపేట శాసనసభ్యుడు నాగరాజు జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళ రావు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## తుఫాన్ బాధిత రైతులకు భరోసా ఇవ్వాలి



**కారేపల్లి, అక్టోబర్ 30, ప్రజా జ్యోతి :** మొంథా తుఫాన్ తో చేతికి వచ్చిన పంట తుడిచిపెట్టకపోయిందని, తుఫాన్ బాధిత రైతులకు కేంద్ర, రాష్ట్రాలు భరోసా కల్పించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో పంటలను జాన్‌వెస్లీ నాయకత్వంలో సీపీఐ(ఎం) బృందం పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ తెలంగాణలో 10 జిల్లాలో తుఫాన్‌తో రైతులు పంటలు నష్టపోయాయన్నారు. తుఫాన్‌తో వీచిన గాలులు, వర్షానికి పంట పోలాలు నీటిలో మునగటం, నేలవారటం జరిగిందన్నారు. రాష్ట్రంలో తీతకు వచ్చిన పత్తి పంట చేనులోనే వర్షానికి తడిసి ముద్దైందన్నారు. రాష్ట్రంలో 30 వేల ఎకరాలలో వరి పంటకు నష్టం వాటిల్లిందన్నారు. తుఫాన్‌తో రైతులు అతులాకుతలం అవుతున్న కేంద్ర,రాష్ట్ర పాలకులు నేటికి స్పందించక పోవటంతో విచారకరమన్నారు. రాష్ట్రప్రభుత్వం పంట నష్టంపై విచారించి కేంద్రానికి నివేధిక పంపాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల విషయంలో తాత్సర్యం చేయకుండా వెంటనే ఎకరాకు రూ.50 వేల పరిహారం ఇచ్చేలా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వర్షానికి తడిసి పంటలను మార్కెట్ రేటు ప్రకారం కొనుగోలు చేసి రైతు మనోధైర్యం చెడకుండా చూడాలన్నారు. తుఫాన్ నష్టంపై సరిగా స్పందించకుంటే బాధితులతోపాటు , రైతులను సమీకరించి అందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు అబ్బాస్, రమావత్ శ్రీరాంనాయక్, స్కెలాబ్‌బాబు, ఎర్ర శ్రీనివాసరావు, మెరుగు రమణ, నవీన్‌రెడ్డి, మండల కార్యేదర్శి కే.నరేంద్ర, నాయకులు కరకపల్లి రాయమల్లు, రావూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ కు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి



**తల్లాడ, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలో పలు ప్రాంతా ల్లో తుఫానుకు నష్టపోయిన పంటలను పరిశీలించిన సిపిఎం తల్లాడ మండల కమిటీ. ఈ సందర్భంగా బాదిత రైతులు తమ బాధలను సిపిఎం నాయకులకు తెలియపరిచారు పార్టీ డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి నష్టాలను ఎదుర్కొని కోటి ఆశలతో ఈ సంవత్సరం వ్యవసాయాన్ని సాగుచేసిన రైతాంగానికి ఈ సంవత్సరం అధిక వర్షాలు కారణంగా చీడపేడలు ఎక్కువయ్యాయని అనేక వ్యయ ప్రయాసలకు తట్టుకొని పండించిన పంట చివరి దశలో వచ్చిన మెంతా తుఫానుకు తుడిచిపెట్టుకుపోయింది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఏ రైతుకు ఇప్పటివరకు అందలేదని ఎకరానికి 50 వేలు చొప్పున నష్టం వాటిల్లిందని వరి రైతులు చివరి దశలో గాలి వర్షానికి పంట మొత్తం కిందపడి పూర్తిగా దెబ్బతిన్నదని ఎకరానికి 40 వేల చొప్పున నష్టం జరిగిందని మిరప రైతులు మూడు సంవత్సరాల నుంచి నష్టాల్లో ఉండి అరకొరగా సాగుచేసిన తుఫాను వల్ల ఎకరానికి రెండు లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని ఇతర కంది పెసర మొక్కజొన్న కూరగాయలు దెబ్బతిన్నాయని రైతులకు కోలుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని తుఫాను వల్ల నష్టపోయిన రైతులను వ్యవసాయ శాఖ ద్వారా అంచనా వేసి వెంటనే నష్టపరహారం చెల్లించి ఆదుకోవాలని అన్నారు. కౌలు రైతులను గుర్తించి భరోసా ఇవ్వాలని లేని పక్షంలో ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉందని వెంటనే వారికి భరోసా కల్పించి ధైర్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని అన్నారు వచ్చిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేసి వెంటనే వారి ఖాతాల్లో డబ్బు జమ చేయాలని పత్తి కొనుగోళ్లలో తేమశాతాన్ని సడలించి కొనుగోలు చేపట్టి రైతులను ఆదుకునే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు నల్లమోతు మోహన్ రావు కళ్యాణపు కృష్ణయ్య సత్తెనపల్లి నరేష్ కర్లకంత శ్రీనివాసరావు పులి వెంకట నరసయ్య నాయుడు పాల్గొన్నారు.

## విజిలెన్స్ ప్రతి ఒక్కరి బాధ్యత

- **అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు విజిలెన్స్ అవగాహన వారము**
- **డిపో మేనేజర్ ఊటుకూరి సునీత**




**సత్తుపల్లి అక్టోబర్30(ప్రజా జ్యోతి)** విజిలెన్స్ అనేది మన అందరి సంయుక్త బాధ్యత అని సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ఊటుకూరి .సునీత అన్నారు. ఆర్టీసీ విజిలెన్స్ జాయింట్ డైరెక్టర్ మరియు ఎండి ఆదేశానుసారం గురువారం సత్తుపల్లి బస్టాండ్ నందు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విజిలెన్స్ అవగాహన వారము సందర్భంగా ఉద్యోగుల చేత ప్రతిజ్ఞ చేపించారు. ఆమె మాట్లా డుతూ ఉద్యోగులందరూ కలిసి విజిలెన్స్ అనే ధర్మాన్ని నిలబెట్టదామని సందర్భంగా ఉద్యోగులకు సూచించారు. ఈనెల 27వ తేదీ నుండి నవంబర్ రెండవ తేదీ వరకు విజిలెన్స్ అవగాహన వారము జరుగుతుందని, ప్రతి ఒక్కరూ విజిలెన్స్ మనందరి బాధ్యతగా గుర్తెరిగి నడుచుకోవాలని అన్నారు. ఈ విధంగా ప్రతి ఒక్క రూ ప్రతిజ్ఞ చేయాలని ఉద్యోగులకు సూచించారు. ప్రతిజ్ఞ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఊటుకూరి సునీత తో పాటు అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితీ, సత్తుపల్లి డిపో ఆర్టీసీ హెడ్ కానిస్టేబుల్ రాములు, కానిస్టేబుల్స్, గ్యారేజీ సిబ్బంది, ఏడీసీలు, ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కీసర శంకరం మృతికి ఎమ్మెల్యే రాగమయి నివాళి



**సత్తుపల్లి అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కీసర రాంబాబు తండ్రి శంకరం అనారోగ్యంతో గురువారం మృతిచెందినారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి స్వగృహానికి వెళ్లి ఆయన పార్ధివ మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఓదార్పునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారంలో ఉన్న సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ చరవాణి ద్వారా రాంబాబుని పరామర్శించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

## తుపాను వల్ల సర్వం కోల్పోయి రోడ్డు నపడ్డ రైతులు

- **వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.**
- **సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**
- **రఘునాథపాలెం మండలం లో నష్టపోయిన పంటలను పరిశీలించిన సీపీఐ(ఎం) నాయకత్వం**



**రఘునాథపాలెం: ప్రజా జ్యోతి** మెంథా తుఫాను వల్ల నష్ట పోయిన మిర్చి, వరి, పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. గురువారం నాడు రఘునాథపాలెం మండల పరిధిలోని నష్టపోయిన పంటలను సీపీఐ ఎం ప్రతినిధి బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ తుపాను కారణంగా జిల్లా లో మిర్చి, వరి, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని, తక్షణమే నష్టపోయిన పంటను అధికార యంత్రాంగం అంచనా వేసి పరిహారం చెల్లించాలని అన్నారు. ఒక రఘునాథపాలెం మండలంలోని 34 వేల ఎకరాలు సాగులో ఉండగా 22,500 ఎకరాలు పత్తి పంట వేశారని, మరో 4700 ఎకరాల్లో వరి మరో 4500 ఎకరాల్లో మిర్చి పంటలను వేసారని వారు తెలిపారు. రఘునాథపాలెం మండలంలో గత సంవత్సరం 12000 ఎకరాలు మిర్చి పంట సాగు చేస్తే వరుసగా నష్టాలు పాలైన రైతులు, పంట మార్పిడి చేసి ఈసారి పత్తి పంటను పెద్ద ఎత్తున సాగు చేశారని వారు గుర్తు చేశారు. అయినప్పటికీ పత్తి పంట ఎర్రబారిపోయి అలాగే అకాల వర్షాల వల్ల పత్తి కాయలు నల్లగా మారి కుళ్లిపోయి తీవ్ర నష్టాన్ని రైతుల చవిచూడాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు జాన్ వెస్లీ తో వరి భారీ వర్షాలు, బలమైన ఈదురు గాలులతో నేలకొరిగిందన్నారు. తెంపడానికి సిద్ధంగా ఉన్న పత్తి, ఇప్పటికే తెంపిన పత్తి వర్షానికి పూర్తిగా తడిసిపోవడంతో బరువు తగ్గి, రంగు మారడంతో సరైన ధర రాకపోవచ్చునని రైతులు వాపోయారు. అకాల వర్షాల వల్ల తుపాను వల్ల సర్వం కోల్పోయి రోడ్డునపడ్డ పడ్డామని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పంట నష్టం అంచనా వేసి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అబ్బాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీ రామ్ నాయక్, స్కెలాబ్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.నవీన్ రెడ్డి, షేక్ మీరా సాహెబ్, మెరుగు రమణ జిల్లా నాయకులు కుటుంబరావు, వర్మ డివిజన్ నాయకులు నాగరాజు, మండల నాయకులు ఇమామ్, నరేష్, షరీఫ్, రహీం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం తక్షణమే నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- బిజెపి నాయకులు డిమాండ్



తల్లాడ, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) : తల్లాడ మండలంలో విరుచుకుపడ్డ ముందా తుఫాన్ రైతాంగాన్ని బిక్కుబిక్కుమనిపించింది. తుఫాన్ కారణంగా వరి, మిర్చి తోటలు, పత్తి పంటలు నేలమట్టమై నాశనం అయినాయి రైతులు తీవ్ర ఆవేదనలో మునిగిపోయారు. భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో తుఫాన్ ప్రభావిత గ్రామాలు బిల్లుపాడు, గోపాలపేట, అన్నారుగూడెం తల్లాడ మల్లారం ప్రాంతాల్లో పర్యటన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చల్లా నాగులు, మాజీ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు గాద కృష్ణారావు పాల్గొన్నారు.పర్యటన సందర్భంగా నేతలు మాట్లాడుతూ గత రాత్రి కురిసిన తుఫాన్ వలన రైతుల చేతికొచ్చిన పంట క్షణాల్లోనే నేలకొరిగిపోయింది. రైతులు ఒక్క ఎకరానికి 20 నుండి 25 వేల రూపాయల వరకు ఖర్చు పెట్టి కోతకు సిద్ధంగా ఉన్న పంట కోసం ఎదురుచూస్తుండగా ప్రకృతి విపత్తు వారిని నాశనం చేసింది. వేల ఎకరాల్లో వరి, మిర్చి, పత్తి పంటలు నష్టపోయాయి. రైతులు ప్రస్తుతం దిక్కుతోచని అయోమయ స్థితిలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో బాజపా నాయకులు ఎల్లంకి సుధాకర్, రైతు సోదరులు పొన్నం వెంకటయ్య, రాయపాటి నరసింహారావు పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావానికి దెబ్బతిన్న మునగ తోటలు, వివిధ పంటలు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి

- పరిశీలించిన సిపిఎం పార్టీ బృందం,



ఎర్రుపాలెం ప్రజా జ్యోతి తుఫాను ప్రభావంతో వీచిన వీధులు గాలుల కు మునగ తోటలను వివిధ పంటలను పడిపోయి రైతులు పూర్తిగా నష్టపోయారని రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎరుపాలెం మండల పరిధిలోని రామాపురం తదితర గ్రామాల్లోని మునగ తోటలను, పత్తి, మిరప, వరి వివిధ క్షేత్రస్థాయిలో సిపిఎం పార్టీ బృందం పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల లో రైతులకు ఉచితంగా పంట బీమా కల్పిస్తానని హామీ ఇచ్చారని రైతులకు ఇచ్చిన హామీ కలగానే మిగిలిపోయిందని నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతు ప్రభుత్వం అని చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిన్నచూపు చూస్తుందని ఈ తుఫాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి పంటలకు నష్టపరిహారంప్రతి ఎకరంకి 40 వేలు అందించి రైతులు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో మండల వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారులు వర్షాల ప్రభావానికి పత్తి వరి మొక్కజొన్న మునగా తదితర పడిపోయిన పంటలను సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగులవంచ వెంకటరామయ్య, లగడపాటి వెంకట్రావు, కొండపాటి శివయ్య, నరేంద్ర రైతులు పెండ్లి నారాయణరావు, నరసింహారావు, కటకం వెంకటరెడ్డి,వెంకట్రావు, వేణు తదితర రైతులు పాల్గొన్నారు.

## ఉద్యమనాయకులకు పురిగడ్డ, భూపోరాటాలకు ఉద్యమగడ్డ ఉసిరికాయలపల్లి గ్రామం

- ఆదర్శవంతురాలు జమిలి.
- జమిలి సంస్మరణ సభలో తమ్మినేని, జాన్‌వెస్లీ.



కారేపల్లి, అక్టోబర్ 30 ప్రజా జ్యోతి : ఉద్యమ నాయకులను అందించిన పురిగడ్డ, భూపోరాటాల ఉద్యమగడ్డ ఉసిరికాయలపల్లిఅని సీపీఐ(ఎం)కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. ఇటీవల మృతి చెందిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ మాతృమూర్తి జమిలి సంస్మరణ సభ గురువారం సింగరేణి మండలం ఉసిరికాయలపల్లిలో మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్ అధ్యక్షత నిర్వహించారు. ఈసభలో తమ్మినేని వీరభద్రం, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీలు పాల్గొని జమిలి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు ఆర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉసిరికాయలపల్లి ప్రాంతంలో సీపీఐ(ఎం) నెరిపిన భూ పోరాటం ద్వారా భూస్వామి పర్సా కృష్ణారావుకు చెందిన 6 వేల ఎకరాల భూమిని పంచిన చరిత్ర ఉందన్నారు. తర్వాత పోరాటాల పరిణామంలో భూస్వాములే దిగివచ్చి ఉదార స్వభావం చూపారన్నారు. ఎంతో చరిత్ర ఉన్న ఉసిరికాయలపల్లి నుండి మూడ్ శోభన్ లాంటి నాయకత్వం వచ్చిందన్నారు. నిరుపేద కుటుంబమైనా తమ కుమారులు ఉన్నతంగా ఎదగాలని సమాజానికి సేవ చేయాలని జమిలి తపించడం గొప్ప విషయమన్నారు. మూడు శోభన్ లాంటి పోరాట వీరుడికి జన్మనిచ్చిన తల్లి మూడు జమ్లి అని, ఆమె స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలలోకి తమ వారసులను పంపించాలని కోరారు. అంతకుముందు జమిలి కుటుంబ సభ్యులు మూడ్ శోభన్, మోహన్, రవి, కుమార్తె లలిత, అల్లుడు బాలుకు సానుభూతిని తెలిపారు.

ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, ఎండి అబ్బాస్, ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల కార్యదర్శులు నున్నా నాగేశ్వరావు, మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, స్కైలాబ్ బాబు, శ్రీరాం నాయక్, అన్నవరపు కనకయ్య, మాచర్ల భారతి, బండి రమేష్, ఎస్టీఎఫ్ జాతీయ కన్వీనర్ చావా రవి, పిట్టల రవి, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కోట రమేష్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం ,బొంతు రాంబాబు, మాదినేని రమేష్, ఎర్రా శ్రీనివాసరావు, రేపాకుల శ్రీనివాస్, కొలగాని బ్రహ్మచారి, అన్నవరపు సత్యనారాయణ, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరావు, మెరుగు రమణ, ఎస్‌ఏ నబి, నవీన్ రెడ్డి, బషీర్, భూక్య రమేష్, మండల కార్యదర్శి కె.నరేంద్ర, వజ్జా రామారావు, కొండబోయిన ఉమావతి, ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ డి. వెంకటేశ్వర్లు, కోటమైసమ్మ దేవస్థానం చైర్మన్ పర్సా పట్టాబి రామారావు, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నాయకులు తేజ్యానాయక్, కాంగ్రెస్ మహిళా రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల, నాయకులు దేవ్లా నాయక్, టీటీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, టీడీపీ మండల అధ్యక్షులు పోలూరి రామారావు, నాయకులు కేసగాని రామ్మూర్తి, కేలోత్ రవి, ఆర్.మంగయ్య, కేసగాని ఉపేదేర్, చందర్, సైదులు, కరపల్లి రాయమల్లు, ముక్కా సీతారాములు, కిరణ్, క్రిష్ణ, రమేష్, సురేష్, గోపాల్, అబ్బాస్ తదితరులు పాల్గని నివాళులు అర్పించారు.

## తుఫాన్ కు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- మండల బిజెపి కన్వీనర్ దేవరకొండ కోటేశ్వరరావు



ఎర్రుపాలెం ప్రజా జ్యోతి మండలంలో పలు ప్రాంతా ల్లో తుఫానుకు నష్టపోయిన పంటలను పరిశీలించిన బిజెపి మండల కన్వీనర్ దేవరకొండ కోటేశ్వరరావు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి నష్టాలను ఎదుర్కొని కోటి ఆశలతో ఈ సంవత్సరం వ్యవసాయాన్ని సాగుచేసిన రైతాంగానికి ఈ సంవత్సరం అధిక వర్షాలు కారణంగా చీడపేడలు ఎక్కువయ్యాయని అనేక వ్యయ ప్రయాసలకు తట్టుకొని పండించిన పంట చివరి దశలో వచ్చిన మెంతా తుఫానుకుతుడిచిపెట్టుకుపోయింది అని అన్నారు. ఎకరానికి 50 వేలు చొప్పున నష్టం వాటిల్లిందని వరి రైతులు చివరి దశలో గాలి వర్షానికి పంట మొత్తం కిందపడి పూర్తిగా దెబ్బతిన్నదని ఎకరానికి 40వేల చొప్పున నష్టం జరిగిందని మిరప రైతులు మూడు సంవత్సరాల నుంచి నష్టాల్లో ఉండి అరకొరగా సాగుచేసిన తుఫాను వల్ల ఎకరానికి రెండు లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని ఇతర కంది పెసర మొక్కజొన్న కూరగాయలు దెబ్బతిన్నాయని రైతులకు కోలుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని తుఫాను వల్ల నష్టపోయిన రైతులను వ్యవసాయ శాఖ ద్వారా అంచనా వేసి వెంటనే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని అన్నారు. కౌలు రైతులను గుర్తించి భరోసా ఇవ్వాలని లేని పక్షంలో ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉందని వెంటనే వారికి భరోసా కల్పించి ధైర్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని అన్నారు వచ్చిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేసి వెంటనే వారి ఖాతాల్లో డబ్బు జమ చేయాలని పత్తి కొనుగోళ్లలో తేమశాతాన్ని సడలించి కొనుగోలు చేపట్టి రైతులను ఆదుకునే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పని చేయాలని ఆయన అన్నారు.

## తుఫాన్ సహాయక చర్యలలో ఆపద మిత్రలు కీలకపాత్ర

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి స్థానిక మొంథా తుఫాన్ సహాయక చర్యలలో ఆపద మిత్రలు కీలకపాత్ర పోషించారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.విపత్కర సమయంలో ప్రజలను అప్రమత్తం చేస్తూ సహాయక చర్యలలో చురుగ్గా పాల్గొనేందుకు ప్రతి మండలానికి కొంత మంది ఆపద మిత్రలను ఎంపిక చేసి అవసరమైన శిక్షణ గతంలో అందించామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 300 మంది యువతకు ఆపదమిత్ర లుగా ఎంపిక చేసి,శిక్షణ ఇచ్చామన్నారు.ఖమ్మం జిల్లా మున్నేరు పరివాహక ప్రాంతంలో గల లోతట్టు ప్రాంతాలైన సారధి నగర్, బొక్కల గడ్డ,అగ్రహారం కాలనీ, వెంకటేశ్వర నగర్, పద్మావతి కాలనీలలో మొంథా తుఫాన్ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న ఆపదమిత్రలు,బుధ,గురువారాల్లో మున్నేరు లోతట్టు ప్రాంతాల ప్రజలను చైతన్య పరుస్తూ పునరావాస కేంద్రాలకు తరలించుటలో పూర్తిగా సహాయ సహకారాలు అందించారని తెలిపారు.ప్రజలకు తుఫాన్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ, జిల్లా అధికారులతో సహాయక చర్యలలో చాలా చురుగ్గా పాల్గొన్నట్లు జిల్లా కలెక్టర్ అన్నారు.

## చిన్నారి రుషిత పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలో పెన్నులు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



మధిర ప్రజా జ్యోతి మండల ఇల్లూరు వాస్తవ్యులు కోట కళ్యాణ్ లక్ష్మి దంపతుల కుమార్తె రుషిత పుట్టినరోజు సందర్భంగా జడ్పీహెచ్ఎస్ ఇల్లూరు పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్ మరియు పెన్నులు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సుబ్బారావు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో పుట్టిన రోజులు పేర్లతో డబ్బులు వృధా చేస్తుంటే కళ్యాణ్ దంపతులు మంచి మనసుతో పాఠశాలలో ఉన్న పేద విద్యార్థులకు ఫ్యాట్లు పెన్నులు పంపిణీ చేయడం చాలా సంతోషకరమని చిన్నారి రుషిత నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో తులతూగుతు ఉండాలని ఆ భగవంతున్ని ఎల్లవేళలా ప్రార్థిస్తున్నానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి సాంబయ్య శ్రీనివాస్ అబ్దుల్ బక్ష్మిఇందిర విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొని చిన్నారి రుషితను ఆశీర్వదించారు.



# నిబంధనల ప్రకారం లేఔట్ అనుమతులు జారీ

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన లేఔట్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం నగరంలో లేఔట్ అనుమతుల జారీ అంశంలో నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన లేఔట్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి పాల్గొన్నారు.పెండింగ్ ఉన్న లేఔట్ అనుమతులపై కలెక్టర్ సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించి, ప్రతి లే అవుట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి రిమార్క్స్, అభ్యంతరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ప్రస్తుతం ఉన్న దరఖాస్తుల ప్రాంతాలను సాంకేతికతను వినియోగిస్తూ జిల్లా కలెక్టర్ గతంలో అక్కడ ఏమైనా నీటి వనరులు ఉన్నాయా వంటి అంశాలను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ లేఔట్ అనుమతులను నిబంధనల ప్రకారం జారీ చేయాలని అన్నారు. చివరి నిమిషంలో నాలా కన్వర్షేషన్ సంబంధించి ఫీజు చెల్లింపులు చేసి సమావేశానికి తీసుకుని వచ్చిన ప్రతిపాదనలు మరోసారి పరిశీలించి పూర్తి స్థాయిలో అన్ని నిబంధనలు పాటిస్తున్నారో లేదో గమనించాలని కలెక్టర్ అన్నారు.లేఔట్ లో అప్రోచ్ రోడ్డు, అంతర్గత రోడ్లు ఉండాలని అన్నారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన మేర భూమి లే ఔట్ లో కేటాయింపులు జరిగేలా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.లేఔట్ లో స్ట్రీట్ లైట్స్, సీవరేజి వ్యవస్థ, డ్రైనేజీ వ్యవస్థ త్రాగునీటి సరఫరా విద్యుత్ సరఫరా తప్పనిసరిగా ఉండాలని అన్నారు.లేఔట్ ప్రాంతం నీటి వనరులు, నీటి ప్రవాహాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు.లేఔట్ ఆమోద ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, నిబంధనలకు లోబడి మాత్రమే అనుమతులు జారీ చేయాలని,మనం జారీ చేసిన అనుమతులలోని నిబంధనలు అభివృద్ధి సమయంలో పాటిస్తున్నారా లేదా రెగ్యులర్ పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు.ఈ కమిటీ సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, పంచాయతీ రాజ్ ఎస్ఇ వెంకట్ రెడ్డి,మునిసిపల్, ఇరిగేషన్ అధికారులు,టౌన్ ప్లానింగ్ అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్ఫామ్ పై సమీక్షా సమావేశం

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఛాంబర్ లో మధ్యాహ్నం జిల్లా ప్రోగ్రాం అధికారులతో ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్ఫామ్ ఐ.హెచ్.ఐ.పి. పై డి.ఎం.హెచ్.ఓ.డా. బి. కళావతి బాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.కమీషనర్, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం,డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ఆదేశానుసారం జిల్లా లో వైద్య ఆరోగ్యాశాఖ ద్వారా అందుతున్న సేవలు ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేస్తున్నప్పటికినీ జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల ద్వారా లబ్ధిదారుల వివరాలు,లభిస్తున్న సేవలు కూడా ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలనీ, ప్రైవేట్ ఆసుపత్రుల.మనేజింగ్ డైరెక్టర్ ల డాటాను సేకరించాలని,అందుకుగాను ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు,ఓనర్లు, మేనేజింగ్ డైరెక్టర్ వివరాలు – పేరు, కాంటాక్ట్ నంబర్, ఆధార్, మెయిల్ ఐ.డి,పుట్టినతేది మొదలైన వివరాలు అందించాలని, అలాగే లాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్ ల వివరాలను కూడా గూగుల్ స్ప్రెడ్ షీట్ లో వెంటనే నమోదు చేయాలని, కాబట్టి ప్రైవేట్ ఆసుపత్రుల మేనేజింగ్ డైరెక్టర్ లు ఆరోగ్య నిర్వహణ సమాచార వ్యవస్థ లో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు,సిబ్బందికి సహరించి వివరాలు పంపించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.బి. కళావతి బాయి తెలిపారు.సమీక్షలో జిల్లా అదనపు డి.ఎం.హెచ్.ఓ.డా.వెంకటరమణ,డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా.చందు నాయక్, జిల్లా మాస్ మీడియా అధికారి వి.సుబ్రహ్మణ్యం,స్టాటస్టికల్ ఆఫీసర్ నవీన్ కుమార్,డి.ఎస్.ఓ.వేణు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రరూపం దాల్చిన మున్నేరు నది





**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ అర్బన్ మండలాల మధ్య ఉన్న మున్నేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. మొంథా తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా ఎగువ జిల్లాలైన మహబుబాబాద్ జిల్లాలో బుధవారం కురిసిన భారీ వర్షాలకు వరద నీరు వచ్చి మున్నేరులో చేరుతుండటంతో క్రమక్రమంగా పెరిగింది. గురువారం నాడు వర్షం తగ్గిన వరద మాత్రం నిలకడగా ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి వెళ్తున్నారు. ఉదయం 12 గంటల వరకు 23 అడుగుల వరకు ఉన్న మున్నేరు మధ్యాహ్నం నుంచి 25 అడుగులు మార్కు దాటింది. అదే ప్రవాహం సాయంత్రం వరకు కూడా నిలకడగా కొనసాగుతుంది. ఖమ్మం రూరల్ మండలంలోని కె.బీ ఆర్ నగర్ కాలనీలో నాలుగు లైన్లో వరకు వరద నీరు వచ్చి చేరడంతో మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి ప్రజలను అప్రమతం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. అదే విధంగా రాజీవ్ గృహకల్ప కాలనీలో 17 కుటుంబాలను కేంద్రాలకు తరలించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు, అధికారులు ముంపు ప్రాంతాలైన జలగం నగర్, కె.వి.ఆర్ నగర్, రాజీవ్ గృహకల్ప, కరుణగిరి ప్రాంతాల ప్రజలకు ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. ఆయా ప్రాంతాల్లోని పలువురు తమ విలువైన వస్తువులను సర్దుకుని సురక్షిత ప్రాంతాలకు తరలి వెళుతున్నారు. గురువారం తెల్లవారే సరికి మున్నేరు ఉగ్రరూపం దాల్చి 25 అడుగులకు చేరింది. ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, రూరల్ ఏసిపి తిరుపతి రెడ్డి, తాసిల్దార్ రాంప్రసాద్, సీఐ ఎం రాజు లు మున్నేరు ఉధృతిని పరిశీలిస్తున్నారు.

## వరి ధాన్యం ఆరబెట్టే మొబైల్ డ్రైయర్ ప్రారంభించిన అదనపు కలెక్టర్

- రైతులు పక్కృతి విపత్తు కు అనుగుణంగా వరి వంగడాలను ఎన్నుకోవాలి..
- రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలి..
- ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి.

**కల్లూరు అక్టోబర్ 30 ప్రజా జ్యోతి** కల్లూరు పట్టణం వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి వరి ధాన్యం ఆరబెట్టే ఆధునిక సాంకేతిక యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా లో 3,69,000 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనాతో ముందస్తు ప్రణాళికగా 320 సెంటర్లకు 56 లక్షల గోనె సంచుల అవసరం ఉండగా అందుబాటులో 49 లక్షలు గోనె సంచులు మరియు 14 వేల టార్పాలిన్ పట్టాలు సెంటర్ వారీగా 100 నుండి 150 పట్టాలు అందుబాటులో ఉన్నాయని రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు ప్రక్రియ కట్టుదిట్టంగా నిర్వహించాలని. ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులు వివరాలు వారు తీసుకొచ్చిన వడ్ల వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని వడ్ల తేమశాతం ఎప్పుడు రికార్డు చేసి కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు అధికారుల సమన్వయంతో వరి ధాన్యం శుభ్రపరిచే యంత్రాలు మరియు నూతనంగా ప్రారంభించిన వరి ధాన్యం ఆరబెట్టే సాంకేతిక యంత్రంతో రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యాన్ని హార్వెస్ట్ దశ నుండి వరి కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధర పొందాలని అన్నారు. రైతులకు మిల్లర్లకు నష్టం జరగకుండా అధికారులు సమన్వయంతో ఎమ్మార్వో వ్యవసాయ అధికారి గ్రామ పాలన అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా దాన్యం డబ్బులు చెల్లింపులు జరగాలని సూచించారు.రైతుల సమస్యను జిల్లా పరంగా 1077 టోల్ ఫ్రీ నెంబర్లు ద్వారా తెలియజేయవచ్చు అని తెలిపారు. రాష్ట్ర పరంగా టోల్ ఫ్రీ 18004250033 నెంబర్లు అందుబాటులో ఉంటాయని అన్నారు. అనంతరం జిడిపి పల్లి లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు.ఈ పర్యటనలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ జి.శ్రీలత, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం అబ్దుల్ అలీ.కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, కల్లూరు ఎమ్మార్వో పులి సాంబశివుడు, వ్యవసాయ అధికారి రూప, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, భాగం ప్రభాకర్ చౌదరి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## రైతుల పాలిట శాపంగా మారిన మొంథా తుఫాన్



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** మూడు రోజులుగా మొంథా తుఫాన్ తో భారీగా కురుస్తున్న వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా ఖమ్మం రూరల్ మండలంలో వరి, పత్తి, మిర్చి.మొక్కజొన్న, తదితర రైతుల పంటలతో పంట నష్టం జరిగింది. ప్రభుత్వం తక్షణమే నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. అంతేకాక రైతాంగాన్ని . తుఫాన్ కారణంగా వరి, మిర్చి, తోటలు పత్తి పంటలు నేలమట్టమై నాశనం అయినాయి. రైతులు తీవ్ర ఆవేదనలో మునిగిపోయి ఉన్నారు. ప్రభుత్వం వెంటనే నష్టపోయిన పంటలను, జరిగిన నష్టాన్ని గుర్తించి తగిన నష్టపరిహారం ఇవ్వాలని కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాన్ని రైతులు డిమాండ్ చేశారు. పంటలు మార్కెట్ కు వస్తున్న తరుణంలోనే తుఫాన్ చాలా నష్టం కలిగించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రైతులు దిక్కుతోచని అయోమయ స్థితిలో ఉన్నామని, ఎకరానికి 20 నుండి 25 వేల రూపాయల వరకు నష్టపరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు.

## కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి



**వేంసూరు అక్టోబర్ 30 ( ప్రజాజ్యోతి) :** సత్తుపల్లి నియోజక వర్గం– వేంసూరు మండలానికి చెందిన లబ్ధిదారుల కు ఈరోజు సత్తుపల్లి పట్టణం క్యాంప్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కులు సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి అందజేశారువేంసూరు మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి చెక్కులు ST 08, SC 14, BC 03 మొత్తం 25 మంది లబ్ధిదారులకు.. 25,02,900 రూపాయలు విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులు MRO తో కలిసి అందించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్రమంత్రివర్యులు బట్టి తుమ్మల పొంగులేటి ఆధ్వర్యంలో మరియు ఇతర మంత్రివర్యులు ఆధ్వర్యంలో అందుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు గురించి లబ్ధిదారులకు, కాంగ్రెస్ శ్రేణులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి మరియు వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఉగ్రరూపం దాల్చిన మున్నేరు నది






- **రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రైతుల ఆవేదన**

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ అర్బన్ మండలాల మధ్య ఉన్న మున్నేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. మొంథా తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా ఎగువ జిల్లాలైన మహబుబాబాద్, వరంగల్ జిల్లాల్లో బుధవారం కురిసిన భారీ వర్షాలకు వరద నీరు వచ్చి మున్నేరులో చేరుతుండటంతో క్రమక్రమంగా పెరిగింది. గురువారం నాడు వర్షం తగ్గిన వరద మాత్రం నిలకడగా ఉధృతంగా ప్రవహిస్తోంది. మండలాలలో గుర్రాలపాడు, పెద్ద తండా, వెంకటగిరి, గుదిమల్ల, మున్నేరు నది పరివాహక ప్రాంతాలలో వరి పంట కోత దశలో ఉండడంతో మున్నేరు నది ఉగ్రరూపం దాల్చడంతో వరి పంట రైతులు అధిక నష్టం వాటిల్లిందని వాపోతున్నారు. సమాచారం తెలుసుకున్న వ్యవసాయ విస్తరణ అధికారి ఎం ఆదర్శ్ రైతుల పొలాలను సందర్శించారు. మున్నేరు నది ఉగ్రరూపం దాల్చడంతో నీట మునిగిన పంటలను వారు పరిశీలించారు. రైతులు మాట్లాడుతూ పంటలు మార్కెట్ కు వస్తున్న తరుణంలోనే తుఫాన్ వల్ల వచ్చిన వరదలు రైతులకు చాలా నష్టం కలిగించిందని, ప్రస్తుతం రైతులు దిక్కుతోచని అయోమయ స్థితిలో ఉన్నారని, నీట మునిగిన పంటలను, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్టాన్ని గుర్తించి ఎకరానికి 20 నుండి 25 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు.

## గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు సిఐ ఉస్మాన్ షరీఫ్

- **గంజాయి విక్రయించినా, సేవించినా చట్టరీత్యా నేరమ**



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి** గంజాయి విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తప్పవని సీఐ ఉస్మాన్ షరీఫ్ హెచ్చరించారు. ఖమ్మం జిల్లా రఘునాథ పాలెం లోని సబ్ స్టేషన్ వెనకాల వెంచర్ లో గంజాయి త్రాగడానికి తీసుకొని వచ్చిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 70 గ్రాములు హాశీష్ ఆయిల్ స్వాధీనం చేసుకొని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టులో రిమాండ్ చేసిన రఘునాథ పాలెం పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా సి ఐ ఉస్మాన్ షరీఫ్ మాట్లాడుతూ తాత్కాలిక ఆనందం కోసం యువత తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని కోరారు, యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని యువత మంచి బాటలో నడవాలి. డ్రగ్స్, గంజాయి విక్రయం, వినియోగం పట్ల ఎవరైనా విక్రయిస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. పాల్గొన్న ఎస్ఐ నరేష్. మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం సీనియర్ నాయకులు దోమలు సామేలు




**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ నీ మర్యాద పూర్వకంగా కలిసిన ఎర్రుపాలెం మండలం సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీటీసీ దోమందల సామేలు ఈ సందర్భంలో పలు రాజకీయ అంశాలపై ఆయనతో మాట్లాడినట్టు సామేలు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ శీలం హరీష్ రెడ్డి వాసిరెడ్డి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రిని కలిసిన కల్లూరు మండల కిసాన్ అధ్యక్షులు



**కల్లూరు అక్టోబర్ 30 ప్రజా జ్యోతి** హైదరాబాద్ ప్రజా భవన్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు బట్టి విక్రమార్క ని బుధవారం కలసి మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన సత్తుపల్లి నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేసిన కలరు, వేంసూర్ మండలాల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించి రైతులకు అండగా ఉంటామని ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క భరోసా ఇచ్చారని కల్లూరు కిసాన్ అధ్యక్షులు శీలం బ్రహ్మ రెడ్డి తెలిపారు.

## రన్ ఫర్ యూనిటీ కార్యక్రమానికి ప్రజలు హాజరు కావాలి




**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా, రేపు అనగా తేదీ 31.10.2025 ఉదయం 7 గంటలకు ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ని ఉద్దేశించి కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమం వరంగల్ క్రాస్ రోడ్ నుంచి నాయుడుపేట జంక్షన్ వరకు సుమారు రెండు కిలోమీటర్ల దూరం పరుగు మరియు నడక రూపంలో నిర్వహించబడుతుంది. ఉత్సాహవంతులైన అందరూ కూడా ఆహ్వానితులే. ఈ కార్యక్రమం ప్రారంభానికి 15 నిమిషాల ముందు అనగా 6:45 నిమిషాలకు ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో హాజరుగా ఉండగలరు అని రూరల్ సి ఐ రాజు తెలిపారు.

## హస్తం గుర్తుకు ఓటు వేద్దాం జూబ్లీహిల్స్ నియోజకవర్గం గెలిపిద్దాం డాక్టర్ దయానంద్



**సత్తుపల్లి అక్టోబర్30(ప్రజా జ్యోతి)** హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిట శ్రీహరి, రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ జూబ్లీహిల్స్ లోని 121 డివిజన్ లో ఎన్నికల ప్రచారాన్ని గురువారం ముమ్మరం చేశారు. డోర్ టు డోర్ ప్రచారంలో చేసిన సభ్యుడు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తో కలిసి డోర్ టు డోర్ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ గుర్తుకు ఓటు వేయాలని, కాంగ్రెస్ పార్టీ పాలన ఏర్పడి అతి తక్కువ కాలంలోనే ఎంతో అభివృద్ధి చేశారని, డివిజన్ అభ్యర్థులకు తెలియజేశారు. అభివృద్ధికి జూబ్లీహిల్స్ కేరాఫ్ అవుతుందని, నవీన్ యాదవ్ కు అత్యధిక ఓట్లు వేసి గెలిపించి, అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని ప్రచారంలో తెలియజేశారు. అభివృద్ధి, సంక్షేమాలు కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యం అవుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటరెడ్డి, నాగ వర్ధన్, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, మండల పట్టణ అధ్యక్షులు శివ వేణు, గాదె చెన్నారావు, పంది వెంకటేశ్వర రావు, మానుకోట ప్రసాద్, సందీప్ గౌడ్, రాంబాబు, నరసింహ రావు, అడపా అనిల్, దీపక్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఉన్నారు.

## ఉద్యోగాలు సద్వినియోగం చేసు కోండి ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి అక్టోబర్30(ప్రజా జ్యోతి)** ఇటీవల ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, ఎమ్మెల్యే, టాస్క్ సంయుక్తంగా నిర్వహించిన మెగా జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన వారికి గురువారం సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సెలెక్టె పేపర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏదో ఒక ఉద్యోగం చేసుకొని తన కాళ్ళ మీద తాను నిలబడాలి అనే ఉద్దేశంతోటి మెగా జాబు మేళాను ఏర్పాటు చేశామని, ఉద్యోగం అలాంటిది, ఇలాంటిది అని చూడకుండా ముందు జాబులో జాయిన్ అయి మంచిగా ఉద్యోగం చేసుకుంటుంటే అదే భవిష్యత్తుకు దారి చూపిస్తుందని తెలియజేశారు. మన సిన్సియారిటీ మనల్ని కాపాడుతుందని, మనస్ఫూర్తిగా ఉద్యోగం చేయండి, పదిమందికి చేయూతగా ఉండండి అని అందరికీ ఉద్యోగ బాధ్యతపై విశ్లేషత అందించారు. భవిష్యత్తులో ఇలాంటివి ఇంకా ఏర్పాటు చేస్తామని, రానివారు బాధపడవద్దు అని, ముందు ముందు మంచి రోజులు ఇంకా ఉన్నాయని అందరికీ ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. ఆమె వెంట కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు ఉన్నారు.

## ఖమ్మం జిల్లా డిసిసి రేసులో న్యాయవాది



**కల్లూరు అక్టోబర్ 30 ప్రజా జ్యోతి** కల్లూరు పట్టణానికి చెందిన ఖమ్మం జిల్లా బిసి అధ్యక్షులు మరియు సత్తుపల్లి న్యాయవిభాగంలో సీనియర్ మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పనిచేసిన బీసీ యువ నేత పెద్దబోయిన రామ నరసింహారావు ఖమ్మం జిల్లా డిసిసి అధ్యక్షుడి రేసులో ఉన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం బి సి నేతగా రిజర్వేషన్ లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిగణలో తీసుకొని జిల్లా అధ్యక్షుని పదవికి ఇస్తే ఆ పదవికి వన్నె తెచ్చే క్రియాశీల వ్యక్తిగా నిరూపించుకుంటానని జిల్లా లోని అన్ని వర్గాల ప్రజలను కార్యకర్తలను నాయకులను సమన్వయం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ నీ బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.